గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్


# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 18-08-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-08-18 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-08-19 | 2022-08-20 | 2022-08-21 | 2022-08-22 | 2022-08-23 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 5.0 | 2.0 | 2.0 | 2.0 | 2.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 34.3 | 34.2 | 34.2 | 33.8 | 33.2 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 23.8 | 22.8 | 23.7 | 22.8 | 23.4 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 78 | 77 | 78 | 80 | 78 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 64 | 63 | 58 | 58 | 60 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 2.0 | 3.0 | 2.0 | 4.0 | 3.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 250 | 280 | 290 | 290 | 280 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 2 | 3 | 2 | 3 | 2 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశం వున్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 33-34 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 22-24 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

జులైలో వేరుశనగ విత్తని రైతులు ప్రత్యామ్నాయ పంటలైన సజ్జ, కంది, ఆముదము, కొర్ర, అనప వంటి పంటలను విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వేరుశనగ పూత దశలో వుండి కలుపుతీత చేపట్టని రైతులు జిప్సం ఎకరాకు 200 కిలోలు చొ.న. మొక్క వరుసల మధ్య వేసుకొని అంతర కృషి చేపట్టాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం వేరుశనగవేరుశనగలో పొగాకు లద్దె పురుగు ఉధృతి అధికమయ్యే అవకాశం వుంది. నివారణగా ఎకరానికి క్వినాల్ ఫాస్ 400 మి.లీ. (లేదా) వేప నూనె 1000 మి.లీ. 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. • ఎకరానికి 10 పక్షి స్థావరాలను ఏర్పాటు చేసుకోవాలి. ఎదిగిన లార్వాలకు థయోడికార్బ్ 200 గ్రా. (లేదా) నొవాల్యురాన్ 200 మి.లీ. (లేదా) క్లోరోఫినాపైర్ 400 మి.లీ. రైనాక్సిపైర్ 50 మి.లీ. (లేక) ఫ్లూబెండమెయిడ్ 40 మి.లీ. మందును 200 లీటర్ల నీటికి కలిపి ఎకరానికి పిచికారి చేయాలి (లేదా) విషపు ఎర ఉండలను చిన్నవిగా తయారు చేసి (వరి తవుడు 5 కిలోలు + బెల్లం ½ కిలో + మొనోక్రోటోఫాస్ లేక క్లోరిపైరిఫాస్ 500 మి.లీ. (లేదా) మిథోమిల్ 300 మి.లీ.) ఎకరా పొలంలో సాయంత్రం పూట సమానంగా చల్లాలి. • బాల్య దశ నుంచి పూత దశలో వున్న వేరుశనగలో పచ్చ దీపపు పురుగులు ఆశించి నష్ట పరచవచ్చును. నివారణగా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./ లీటరు నీటికి చొప్పున కలిపి పంటపై పిచికారి చేసుకోవాలి. |
| వరి | • ప్రస్తుతం వరిలో ఆకుముడత ఆశించి వుంది. వర్ష సూచన ఉన్నందున అధిక వర్షాలకు ఆకు ముడుత తగ్గే అవకాశం వుంది. వర్షం కురిసే ప్రాంతాలలో మందుల పిచికారి చేపట్టరాదు. |
| మైజ్ | • ప్రస్తుతం మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించే అవకాశం ఉన్నందున ఫిరమోన్ ఎరలు ఎకరాకు 10 చొప్పున అమర్చుకొని బుట్టకు 10 పురుగులు కనిపించిన వెంటనే నివారణగా • బాల్య దశలో ఉన్న మొక్కలపై మొదటి మరియు రెండవ దశ లార్వాల నివారణగా వేప నూనె 5 మి.లీ./లీ. నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి. • మూడవ మరియు నాల్గవ దశ లార్వాల నివారణగా థయోడికార్బ్ 2 గ్రా./లీ. నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| టమోటా | • ప్రస్తుతం టమోటాలో ఎండు మరియు వడలు తెగులు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణగా మంకోజెబ్ 3 గ్రా. /లీ. నీటికి చొప్పున పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | వంగలో కొమ్మ మరియు కాయ తొలుచు పురుగు నివారణకు పురుగు సోకిన కొమ్మలను తుంచి దూరంగా పారవేయవలెను. ఫీరమోన్ ట్రాప్స్ ఎకరాకు 8 చొప్పున అమర్చుకోవాలి. నివారణగా స్పైనోసాడ్ 0.3 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |